

# ట్రంప్ అ'ద్వితీయం'

అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ జయకేతనం

నాలుగేండ్ల తర్వాత మళ్లీ ఎన్నిక

50% పైగా ఓట్లతో స్పష్టమైన ఆధిక్యం

ఉపాధ్యక్షుడిగా తెలుగింటి అల్లుడు జేడీ వాన్స్


> 7


మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA

గురువారం THURSDAY 7.11.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 132 ‖ వెల (Price) రూ.6.50 | షష్ఠి

గురువారం, సూర్యోదయం: 6-17, సూర్యాస్తమయం: 5-42. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు కార్తిక మాసం శుక్ల పక్షం తిథి: షష్ఠి రాత్రి 12-35 వరకు. నక్షత్రం: పూర్వాషాఢ ఉదయం 11-47 వరకు, తదుపరి ఉత్తరాషాఢ. వర్జ్యం: రాత్రి 7-53 నుంచి రాత్రి 9-30 వరకు. రాహుకాలం: పగలు 1-25 నుంచి పగలు 2-50 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-05 నుంచి ఉదయం 10-51 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-39 నుంచి పగలు 3-24 వరకు. అమృతకాలం: ఉదయం 6-49 నుంచి ఉదయం 8-28 వరకు.


# స్కాంగ్రెస్.. లూటీ గ్యారెంటీ

## కుంభకోణాలకు ఆలన.. 11 నెలల రేవంత్ పాలన

### మూసీ ప్రాజెక్టూ మేఘాకే అప్పగిస్తరు

నాడు మీరన్న ఈస్టిండియా, మాఫియా, ఆంధ్ర కంపెనీలకు కాంట్రాక్టులు ఎందుకిచ్చినవ్?

ప్రఖ్యాత ఎల్అండ్‌టీ, ఎన్‌సీసీ కంపెనీలను తప్పించి 4,350 కోట్ల కొండగల్ లిఫ్టును ఎందుకు కట్టబెట్టినవ్?

మేఘాను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని ప్రభుత్వ కమిటీ రిపోర్ట్ ఇచ్చినప్పటికీ చర్యలు ఎందుకు తీసుకోలేదు?

సుంకిశాలలో మేఘా కంపెనీ క్రిమినల్ నెగ్లిజెన్స్‌తో రిటెనింగ్‌వాల్ కూలి 70-80 కోట్ల ప్రజాధన నష్టం

హైదరాబాద్‌కు గోదావరి నీళ్ల కోసం 1,100 కోట్లతో ప్రతిపాదించిన ప్రాజెక్టు ఎందుకు బుట్టదాఖలైంది?

ఐఏఎస్ అధికారులూ, ఇరిగేషన్ ఇంజినీర్లూ జాగ్రత్త..!

సీఎం చెప్పినట్టు ఆడితే భవిష్యత్తులో విచారణ తప్పదు

పొంగులేటి కంపెనీ రాఘవకు ప్రాజెక్టు పనులా?

ఇది 'ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్' కాదా? నిబంధన తెలియదా?

కేంద్ర బీజేపీ పెద్దలతో రాష్ట్ర కాంగ్రెస్ పెద్దల కుమ్మక్కు

ఈడీ దాడుల గుట్టు బయటకురానిది అందుకే!

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం



**రూ. 4,400 కోట్ల స్కామ్! స్కాం-1**

ప్రాజెక్టు: కాళేశ్వరం నీళ్లు మూసీలోకి వయా గండిపేట

చేపట్టే కంపెనీ - మేఘా

మొత్తం వ్యయం - రూ. 5,500 కోట్లు

నిజ వ్యయం - రూ. 1100 కోట్లే

**అసలు విషయం:** కొండపోచమ్మ సాగర్ నుంచి గోదావరి నీళ్లను హైదరాబాద్‌కు తీసుకురావడానికి అవసరమయ్యే అన్నీ ప్రణాళికలు ఇప్పటికే పూర్తయ్యాయి. ఈ ప్రాజెక్టు వ్యయం రూ.1100 కోట్ల కంటే మించదు. అయితే, ప్రభుత్వం దాన్ని రూ. 5,500 కోట్లకు పెంచింది.

**ఇవీ ప్రశ్నలు..................**

- రూ. 1100 కోట్లు మించని ఈ ప్రాజెక్టు వ్యయం రూ. 5,500 కోట్లకు ఎలా పెరిగింది?
- ప్రభుత్వ టెండర్లలో మేఘా కంపెనీకే రేవంత్ ప్రభుత్వం అగ్రతాంబూలం ఎందుకు ఇస్తున్నది?
- ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు మేఘా కంపెనీని ఈస్ట్ ఇండియా కంపెనీగా అభివర్ణించిన రేవంత్‌రెడ్డికి ఇప్పుడు ఆ కంపెనీపై ప్రేమ ఎందుకు?

**రూ. 4,350 కోట్ల స్కామ్! స్కాం-2**

ప్రాజెక్టు: కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్

వ్యయం: రూ. 4,350 కోట్లు

అప్పగించిన కంపెనీలు: మేఘా, రాఘవ కన్‌స్ట్రక్షన్స్

బిడ్డింగ్‌లో పాల్గొన్న కంపెనీలు: ఎల్ అండ్ టీ, ఎన్సీసీ, మేఘా, రాఘవ కన్‌స్ట్రక్షన్స్

డిస్‌క్వాలిఫై అయిన కంపెనీలు: ఎల్ అండ్ టీ, ఎన్సీసీ (నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ)

చూపించిన కారణం: టెక్నికల్ బిడ్‌లో సమస్య (వివరణ మాత్రం లేదు)

**ఇవీ ప్రశ్నలు....**

- మేఘా కంపెనీ, రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంటే ఎంతో అనుభవమున్న ఎల్ అండ్ టీ, ఎన్సీసీకి ఈ ప్రాజెక్టు ఎందుకు అప్పగించలే?
- టెక్నికల్ బిడ్‌లో సమస్య అన్నారు? ఏంటా సమస్య?
- కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ వ్యయం 4,350 కోట్లలో నీ (రేవంత్‌రెడ్డి) వాటా ఎంత? రాహుల్‌కు పంపించే వాటా ఎంత?

**లక్షన్నర కోట్ల మూసీ ప్రాజెక్టు స్కాం-3**

ప్రాజెక్టు: మూసీ ప్రాజెక్టు

వ్యయం: రూ. లక్షన్నర కోట్లు

అప్పగించే కంపెనీ: మేఘా

**ఇవీ ఆరోపణలు.........**

- మేఘా కంపెనీకి మేలు చేసేందుకే మూసీ ప్రాజెక్టు తెరమీదకు తెచ్చారు. ఈ ప్రాజెక్టునూ మేఘాకే అప్పగించనున్నారు.
- టెండర్లు పిలువకుండానే ఒప్పందాలు జరిగిపోయాయి. ఇప్పటికే ఢిల్లీకి, మహారాష్ట్రకు డబ్బు మూటలు పోయాయి.

కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను మేఘా ఇంజినీరింగ్ సంస్థకు ఇచ్చేందుకు ప్రయత్నిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారు? బీజేపోళ్లు నిద్రపోతున్నారా? నిజాయతీ ఉంటే ఎందుకు విచారణ జరపడం లేదు.

సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినట్టు ఐఏఎస్ అధికారులు, ఇంజినీర్లు నిబంధనలకు విరుద్ధంగా సంతకాలు పెడితే, మేము అధికారంలోకి వచ్చాక విచారణ తప్పదు. అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలి.

ఏ కంపెనీని ఆంధ్రా కంపెనీ అన్నారో, ఏ కంపెనీని కమీషన్ల కంపెనీ అన్నారో, ఏ కంపెనీని అరాచక కంపెనీ అన్నారో ఆ మేఘా కంపెనీకే మూసీ ప్రాజెక్టు పనులను కూడా అప్పగించి భారీ దోపిడీకి స్కెచ్ వేస్తున్నారు. అధికారం చేపట్టి 11 నెలలైనా నాడు ఈస్టిండియా కంపెనీ అంటూ దూషించిన మేఘాపై రేవంత్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? **-కేటీఆర్**

హైదరాబాద్, నవంబర్ 6 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ 11 నెలల పాలన కుంభకోణాల పాలనగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు ఆగ్రహం వ్యక్తంచేశారు. తక్కువ ఖర్చుతో అయ్యే ప్రాజెక్టుల ప్రతిపాదనలను మార్చి, బడ్జెట్‌ను అమాంతం పెంచి ప్రజాధనం దోచుకొనేందుకు రేవంత్‌రెడ్డి సర్కారు కుట్ర చేస్తున్నదని విమర్శించారు. ప్రఖ్యాత కంపెనీలను టెక్నికల్ బిడ్లలోనే తప్పించి తన బావమరిది కంపెనీకి అమృత్ టెండర్లు, మంత్రి పొంగులేటి కుటుంబానికి చెందిన రాఘవ కంపెనీకి, ఈస్టిండియా కంపెనీ అని తాను దూషించిన మేఘా సంస్థకు రేవంత్‌రెడ్డి దోచిపెడుతున్నారని ఆరోపించారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ నిబంధనను ఉల్లంఘించి దోపిడీకి పాల్పడుతున్నా కేంద్ర దర్యాప్తు సంస్థలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. రూ.4,350 కోట్ల కొండగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును మేఘా, రాఘవ కంపెనీలు చెరిసగం పంచుకోవడం భారీ కుంభకోణమని ఆరోపించారు. గోదావరి నీళ్ల ను హైదరాబాద్‌కు తెచ్చేందుకు రూ.11వందల కోట్లతో అయిపోయే దానికి రూ.5,500 కోట్లు వెచ్చిస్తూ భారీ స్కాం చేయబోతున్నారని దుయ్యబట్టారు. ఇక్కడ రూ.4,000 కోట్ల స్కాం జరుగబోతున్నదని పేర్కొన్నారు. తెలంగాణభవన్‌లో బుధవారం > 2వ పేజీలో

- **రేవంత్‌కు ఇరుపక్కలా...**
  అటు ప్రధాని, ఇటు అదానీ మధ్యలో మూసీ మేఘా కహానీ
- **ఇస్తి వాయనం**
  దామగుండం.. ప్రధానికి రామన్నపేట.. అదానీకి మధ్యలో మూసీ.. మేఘాకు
- **పుచ్చుకుంటి వాయనం**
  1100 కోట్ల అమృత్ ప్రాజెక్టు రేవంత్ బావమరిది సృజన్‌రెడ్డికి
- **4,350 కోట్ల కొడంగల్ ఎత్తిపోతల పథకం**
  సరిగ్గా సగం మేఘా కంపెనీకి మరో సగం రాఘవ కంపెనీకి వాటికోసం ప్రఖ్యాత ఎల్అండ్ టీ, ఎన్సీసీలపై అనర్హత
- **నాడు ఈస్ట్.. నేడు బెస్ట్**
  ఒకప్పుడు మేఘాను 'ఈస్ట్ ఇండియా కంపెనీ' అంటూ పిలిచిన రేవంత్‌కు సీఎం కాగానే అదే కంపెనీ 'బెస్ట్ ఇండియా కంపెనీ'గా మారింది.

## ఇంటింటి సర్వే చెల్లుతదా?

- **జనాభా గణన అంశం కేంద్రానిదే..**
- **సర్వేపై రాష్ట్రాలకు నిర్దిష్ట పరిమితులు**
- **ఈ నేపథ్యంలో బీహార్ నివేదిక గోప్యం**
- **నాటి తెలంగాణ సమగ్ర సర్వేదీ అదేస్థితి**
- **తాజా సర్వేకూ అవే 'న్యాయ' అడ్డంకులు**
- **నిబంధనలు పాటించకుండానే సర్వేకు**
- **చెల్లుబాటుపై బీసీ మేధావుల్లో తీవ్ర చర్చ**

హైదరాబాద్, నవంబర్6 (నమస్తే తెలంగాణ): దేశానికి రోల్‌మాడల్‌గా తెలంగాణలో ఇంటింటి సర్వే చేపడుతున్నామని, రాష్ట్ర ప్రభుత్వం ఓవైపు చెప్తుంటే.. మరోవైపు సర్వే చెల్లుబాటవుతుందా అని బీసీ సంఘాలు అనుమానం వ్యక్తంచేస్తున్నాయి. ముఖ్యంగా బీసీ మేధావివర్గంలో ఈ సర్వేపై లోతైన చర్చ జరుగుతున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానరహిత, లోపభూయిష్ట పద్ధతులకుతోడు న్యాయపరమైన అవరోధాలు సర్వే చెల్లుబాటును ప్రశ్నార్థకం చేస్తున్నాయి. సర్వే వివరాల చట్టబద్ధతకు > 11వ పేజీలో

## రేవంత్ సర్కార్ 'మందు' చూపు

7వేల కోట్లు అదనంగా పిండుకోవడమే లక్ష్యం



బీరుపై 20.. లిక్కర్‌పై 30-50 పెంపు

డిసెంబర్ రెండోవారంలో వడ్డింపు

రెవెన్యూ మీటింగ్‌లోనూ పెంపుపై చర్చ

ఇప్పటికే త్రిసభ్య కమిటీ నివేదిక

15% కమీషన్ కోరుతున్న బ్రేవరీలు

ముడిసరుకు ధరలు పెరిగాయని గగ్గోలు

హైదరాబాద్, నవంబర్ 6 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో మద్యం ధరలు భారీగా పెరగనున్నాయి. బీరుపై కనీసం రూ.20, లిక్కర్ బాటిల్‌పై రూ.30-50 వరకు పెరగనున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. ప్రస్తుతం బ్రూవరీలకు ప్రభుత్వం చెల్లిస్తున్న ధరలను 10 నుంచి 15% మేరకు పెంచాలని నిర్ణయించిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. ఆ నష్టాన్ని పూడ్చుకునేందుకు 20-25 శాతం మేరకు > 11వ పేజీలో

### మద్యం సరఫరాకు బ్రేక్

**సాఫ్ట్‌వేర్ సమస్యలే కారణం** > 11

**రాష్ట్ర వ్యాప్తంగా నిలిచిపోయిన లిక్కర్**



## ఇష్టారాజ్యంగా ఇండ్లు కూలుస్తరా?

**సామాన్లు సర్దుకునే సమయమూ ఇవ్వరా?**

**నోటీసు ఇవ్వకుండా కూల్చివేతలు తగవు**

**చట్టపరమైన ప్రక్రియ పాటించాల్సిందే**

**యూపీ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు ఆగ్రహం**

**బాధితుడికి 25 లక్షలు చెల్లించాలని ఆదేశం**

**ఆక్రమణల తొలగింపుపై మార్గదర్శకాలు జారీ**

న్యూఢిల్లీ, నవంబర్ 6: బీజేపీ పాలిత యూపీలోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వాన్ని సర్వోన్నత న్యాయస్థానం మరోసారి తప్పుబట్టింది. ఇష్టమొచ్చినట్టు పౌరుల ఇండ్లను బుల్డోజర్లతో కూల్చడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. అన్యాయంగా ఒక పౌరుడి ఇంటిని నేలమట్టం చేసినందుకు యోగి ప్రభుత్వానికి జరిమానా విధించింది. చట్టపరమైన > 7వ పేజీలో








## గురుకులంలో మళ్లీ ఫుడ్‌పాయిజన్


**వాంకిడి ఘటన మరువకముందే**

**మంచిర్యాలలో 12 మంది విద్యార్థినులకు అస్వస్థత**

**ఆందోళనలో తల్లిదండ్రులు**

**ఉడకని కిచిడీ, చింతపులుసే కారణమన్న విద్యార్థులు**

**ఇంటి పచ్చడి తిన్నందువల్లేనన్న ఉట్నూర్ ఐటీడీఏ పీవో** > 10







# రేవంత్ ఎర.. బీజేపీకి చెర

## కమలనాథుల భుజం మీద కాంగ్రెస్ తుపాకీ

### రెంటికీ చెడ్డ రేవడిగా పార్టీ..సంఘ్ పరివార్, బీజేపీ సీనియర్ల అంతర్మథనం



బీజేపీ చెవిలో రేవంత్ పువ్వు

కష్టాలొచ్చినప్పుడల్లా రేవంత్‌కు మేమే దిక్కు

డైవర్షనైనా, డైల్యూషనైనా మా పార్టీ వారితోనే

మా వేలితోనే మా కంటిని పొడిపిస్తున్నారు

నిందలు మాకు.. నికార్సైన లాభం ఆయనకు

చివరికి మోదీని, ఈడీనీ కూడా వాడేస్తున్నారు

సంఘ్, సీనియర్ బీజేపీ నేతల్లో తీవ్ర చర్చ

హైదరాబాద్, నవంబర్ 6 (నమస్తే తెలంగాణ) : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతిలో బీజేపీ పావులా మారిందని, ఆయన రాజకీయ అవసరాల కోసం పార్టీని వాడుకుంటున్నాడని పాతతరం బీజేపీ నేతలు, సంఘ్ వర్గాల్లో చర్చ నడుస్తున్నది. తన చేతికి మట్టి అంటకుండా బీజేపీ భుజం మీద రేవంత్ తుపాకీ పెట్టి తన రాజకీయ ప్రత్యర్థులను కాల్చుతున్నారని విశ్లేషిస్తున్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డికి గాని, కాంగ్రెస్ ప్రభుత్వానికి గాని ఏవైనా పెద్ద సమస్యలు ఎదురైన సందర్భంలో రాష్ట్ర బీజేపీ వ్యవహరిస్తున్న తీరు కూడా అనుమానాలకు తావిస్తున్నదని చెప్తున్నారు. అంశాన్ని పక్కదోవ పట్టించేలానో.., తీవ్రతను తగ్గించేలానో కొందరు బీజేపీ నేతలే వ్యవహరిస్తున్నారని అనుకుంటున్నారు. బీజేపీ ముఖ్యనేతలు అత్యధిక శాతం కాంగ్రెస్ మీద కన్నా బీఆర్ఎస్ పైనే విమర్శలు చేయడాన్ని ఇందుకు ఉదహరిస్తున్నారు. మొత్తంగా సీఎం రేవంత్‌రెడ్డి ట్రాప్‌లో బీజేపీ పడిందన్న చర్చ మాత్రం సంఘ్, బీజేపీ సీనియర్ నేతల్లో పెద్ద ఎత్తున జరుగుతున్నది. దీనివల్ల బీజేపీకి ఏం లాభమని కూడా చర్చించుకుంటున్నారు. రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి జరిగిన > 11వ పేజీలో

## కర్నాటక కాంగ్రెస్ అవినీతిపై కన్నెర్ర

**20న మద్యం దుకాణాలు బంద్** > 8

**వైన్‌మర్చంట్స్ అసోసియేషన్ పిలుపు**